

ప్రజా న్యూస్
నెట్‌వర్క్

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. | తెలుగు దినపత్రిక



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 185,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,ఆదివారం, తేదీ : 08-11-2026

ఇరాన్‌తో ట్రంప్ మరో యుద్ధానికి సిద్ధమా?
అమెరికా రాజకీయాల్లో పెరుగుతున్న ఒత్తిడి!



ఇరాన్‌తో యుద్ధం పట్ల అమెరికా ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత కూడా ఆయనపై ఒత్తిడి పెంచుతోంది.

ఇరాన్‌కు చెందిన క్షిపణి రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు అమెరికా వెల్లడించింది.

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు? ఒకవైపు యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయని చెబుతూనే.. మరోవైపు ఇరాన్‌పై మరిన్ని దాడులు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు. మిగతా..2లో

ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం




హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు.

ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజీ ఎకోసిస్టమ్ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు.

హైదరాబాద్, నవంబరు 7 : హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు (వశ్రీఖఅస్త్రుఖు వీఱఅఱర్‌వతీ వాతీఱఎస్త్రుతీ దీఖఎబ) వ్యాఖ్యానించారు. ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజీ ఎకోసిస్టమ్ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. మిగతా..2లో

కొడంగల్ టెండర్లలో పొంగులేటి కంపెనీకి లబ్ధి



- కొడంగల్ ఎత్తిపోతలలో భారీ అవకతవకలు జరిగాయన్న కేటీఆర్
- రూ.1450 కోట్ల నుంచి రూ.6825 కోట్లకు ప్రాజెక్టు వ్యయాన్ని పెంచారని విమర్శ
- ఇది క్రోనీ క్యాపిటలిజం, పగటి దోపిడీ అంటూ తీవ్ర విమర్శ

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో
పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు

- దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కలను తమ ప్రభుత్వంలో సాకారం చేస్తున్నామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని పేర్కొన్నారు.



సిద్దిపేట జిల్లా, నవంబరు 7 : దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కలను తమ ప్రభుత్వంలో సాకారం చేస్తున్నామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ (ఐవశ్రీఖఅస్త్రుఖు వీఱఅఱర్‌వతీ ూశీఅఖుఎ ూతీఖుఎస్త్రుఖుతీ) వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డులో 'మన ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల యజమాని పొన్నం కోమల, సమ్మయ్య ముదిరాజ్ కుటుంబానికి బట్టలు పెట్టి, స్వీట్లు తినిపించి, మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దీపావళి సందర్భంగా లబ్దిదారుడి ఇంట్లో క్రాకర్స్, బాణాసంచా కాల్చి పండుగను చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మిగతా..2లో

డిండికి నీళ్లు తీసుకురావడం సాధ్యం కాదు



- ఏదుల నుంచి డిండికి నీళ్లు తీసుకురావడం అసాధ్యమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు.
- గోదావరి నీళ్లను తీసుకువస్తేనే నల్లగొండ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అభిప్రాయపడ్డారు.

నల్లగొండ: ఏదుల నుంచి డిండికి నీళ్లు తీసుకురావడం అసాధ్యమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు.

బీజేపీ మన ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా డ్యామేజ్ చేసింది'
సోనియా గాంధీ విమర్శలు

- గత 12 ఏళ్ల బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య సంస్థలు బలహీనపడ్డాయని సోనియా గాంధీ ఆరోపించారు.
- వ్యవస్థలను పునరుద్ధరించడానికి రాజకీయ పార్టీలు కృషి చేయాలని సోనియా అన్నారు.



ఢిల్లీ : దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థలు గత 12 ఏళ్లలో తీవ్రంగా దెబ్బతిన్నాయని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆరోపించారు. అధికార బీజేపీ ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించారు. దేశ మౌలిక స్వరూపానికి, ప్రజాస్వామ్యానికి జరిగిన నష్టాన్ని ప్రజలు క్రమంగా గుర్తిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ప్రజాస్వామ్య వ్యవస్థలను పునరుద్ధరించడానికి రాజకీయ పార్టీలు సమష్టిగా కృషి చేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. మీ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. గత పన్నెండేళ్లలో దేశ మౌలిక స్వరూపం, ప్రజాస్వామ్యం, సంస్థలకు తీవ్ర నష్టం జరిగిందని సోనియా గాంధీ అన్నారు. ఈ పరిణామాలను ప్రజలు ఇప్పుడు అర్థం చేసుకోవడం ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని, సుపరిపాలనను తిరిగి తీసుకురాగల సామర్థ్యం భారత ఓటర్లకు ఉందని తనకు విశ్వాసం ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో నుంచి వెళ్లిపోయిన మిగతా..2లో

17 ఏళ్ల నిరీక్షణకు తెర.. కూకట్‌పల్లి ఫ్లాట్లపై సుప్రీం కీలక ఆదేశాలు



- కూకట్‌పల్లి ఫ్లాట్లపై 17 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదం
- 101 మందికి నవంబర్ 23లోగా రిజిస్ట్రేషన్ చేయాలని సుప్రీం ఆదేశం
- కొనుగోలుదారులకు అత్యున్నత న్యాయస్థానంలో భారీ ఊరట
- 14 శాతం వడ్డీ వసూలుపై హైకోర్టుదే తుది నిర్ణయమని స్పష్టీకరణ

ఆకాశమే హద్దుగా.. 13,629 అడుగుల ఎత్తులో
భారత వాయుసేన ప్రపంచ రికార్డు

- లడఖ్‌లో భారత వాయుసేన చారిత్రక ఘనత
- 13,629 అడుగుల ఎత్తులో ఐఎల్-76ఎండీ ల్యాండింగ్
- న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో విజయవంతంగా దిగిన విమానం
- ఈ తరహా విమానానికి ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ల్యాండింగ్
- ఎల్ఏసీకి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఎయిర్‌ఫీల్డ్
- తక్కువ గాలి సాంద్రతలో ల్యాండింగ్ చేయడం సవాలు



ఢిల్లీ : లడఖ్‌లో భారత వాయుసేన అరుదైన ఘనత సాధించింది. అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో భారీ విమానాలను నడిపే సామర్థ్యాన్ని చాటుతూ.. ఐఎల్-76ఎండీ రవాణా విమానాన్ని 13,629 అడుగుల ఎత్తులో విజయవంతంగా ల్యాండ్ చేసింది. తూర్పు లడఖ్‌లోని న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో ఈ చారిత్రక ల్యాండింగ్ జరిగింది. ప్రపంచంలో ఈ తరహా విమానానికి ఇదే అత్యంత ఎత్తులో జరిగిన ల్యాండింగ్ అని భారత వాయుసేన ప్రకటించింది. ఈ ఘనతకు సంబంధించిన ఫొటోలు, వీడియోను వాయుసేన సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. విమానం సామర్థ్యంతోపాటు సిబ్బంది నైపుణ్యం, కచ్చితత్వం, మిగతా..2లో

దీపావళి వేళ ప్రధాని మోదీ కీలక సందేశం..




- దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

ఢిల్లీ: దీపాల పండుగ దేశమంతటా వెలుగులు నింపుతోందని, చీకటిపై వెలుగు సాధించే విజయానికి దీపావళి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. ప్రతి ఒక్కరిలాగే తాను కూడా దీపావళిని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటానని తెలిపారు. అయితే, ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సైనికులతో కలిసి దీపావళి జరుపుకోనున్నట్లు వెల్లడించారు. దేశ రక్షణ కోసం కుటుంబాలకు దూరంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్న సైనికులను కలవడం తనకు ప్రత్యేకమైన అనుభూతి అని చెప్పారు.

విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్..
ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం

- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో 'సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్'
- 59 దేశాల నుంచి 1250 మందికి పైగా ప్రతినిధుల భాగస్వామ్యం
- ఏపీలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సమీక్ష
- వాణిజ్యం, గ్రీన్ ఎనర్జీ సహా ఆరు కీలక రంగాలపై ప్రధానంగా చర్చలు
- పారిశ్రామిక భాగస్వామ్యాల కోసం 400 బీటుబీ సమావేశాలు



అమరావతి : విశాఖపట్నం నగరం మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో 31వ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనుంది. 'నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' అనే థీమ్‌తో నిర్వహించే ఈ సదస్సులో 59 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నారు. ప్రపంచ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు, సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు సీఐఐ ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో మిగతా..2లో

ఎమ్మెల్సీపై డెకాయిటీ కేసులా?
చంద్రబాబు సర్కారుపై జగన్ ఫైర్



- ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్టును ఖండించిన జగన్
- బ్యాలెట్ బాక్సుల తరలింపును ప్రశ్నించినందుకు అరెస్టు చేశారని ఆరోపణ
- టీడీపీ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని విమర్శ

అమరావతి: వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్టును ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఎన్నికల అక్రమాలను ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన వారిపై తప్పుడు కేసులు బనాయించి, నిర్బంధించడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపించే పాలన నడుస్తోందని, ఇది అత్యంత హేయమని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా విమర్శించారు. గురువారం పరిషత్ ఎన్నికల పోలింగ్ ముగిశాక, గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం నుంచి మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్సీపై డెకాయిటీ కేసులా?

చంద్రబాబు సర్కారుపై జగన్ ఫైర్

నాగార్జున యూనివర్సిటీలోని స్ట్రాంగ్‌రూమ్‌కు వెళ్లాల్సిన బ్యాలెట్ బాక్సులను మధ్యలో నల్లపాడు వద్ద ఎందుకు దించారని జగన్ ప్రశ్నించారు. ఈ అక్రమాన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. తప్పు చేసి, బ్యాలెట్ బాక్సులు మార్చే ప్రయత్నం చేస్తూ, మళ్లీ తమ వారిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ఒక ఎమ్మెల్సీపై డెకాయిటీ, దొంగతనం కేసులు పెట్టడం కంటే దుర్మార్గం ఏముంటుందని నిలదీశారు. ఈ సందర్భంగా చంద్రబాబును ఉద్దేశించి, "ఈ స్థానిక ఎన్నికల్లో నామినేషన్ల నుంచి బ్యాలెట్ బాక్సుల వరకు అన్నింటినీ రిగ్గింగ్ చేస్తున్నారు. ఈ రకంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే, ప్రశ్నించిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతారా? అధికార, పోలీసు బలంతో అక్రమాలు దాచిపెట్టలేరు. మీ అప్రజాస్వామిక పద్ధతులను దేశమంతా చూస్తోంది. ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారు" అని జగన్ తన ట్వీట్‌లో హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు

మొదటి దశలో పూర్తయిన 2,500కు పైగా ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి సంబరాలు జరుపుతున్నామని మంత్రి పొన్నం తెలిపారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. రెండో దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను వారం పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడం లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో సంతోషకరమైన విషయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

కొడంగల్ టెండర్లలో పొంగులేటి కంపెనీకి లబ్ధి

ఎత్తిపోతల పథకం టెండర్లలో భారీ అవకతవకలు జరిగాయని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన కంపెనీకి అనుచిత లబ్ధి చేకూర్చారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉండగా, దానిని ఇప్పుడు రూ.6,825 కోట్లకు పెంచారని కేటీఆర్ విమర్శించారు. రైతులకు ఇంకా చుక్క నీరు అందకముందే, అంచనా వ్యయాన్ని దాదాపు ఐదు రెట్లు పెంచి రాష్ట్ర సంపదను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. టెండర్ల ప్రక్రియలో మంత్రి పొంగులేటి కంపెనీ ప్రధాన పోటీదారుగా ఉందని, మిగతా కంపెనీలన్నీ నామమాత్రపు పోటీదారులేనని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "క్రోనీ క్యాపిటలిజం, పగటి దోపిడీ అనే పదాలు కూడా ఈ దోపిడీ ముందు చాలా చిన్నవి అయిపోతున్నాయి. రాహుల్ గాంధీ గారూ.. ఈ దోపిడీని వర్ణించడానికి దయచేసి ఏదైనా కొత్త పదాన్ని వెతకడంలో నాకు సహాయం చేయండి" అని అన్నారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి, ప్రాజెక్టుల పేరుతో అంచనాలు పెంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు కట్టబెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.

ఆకాశమే హద్దుగా.. 13,629 అడుగుల ఎత్తులో భారత వాయుసేన ప్రపంచ రికార్డు

వృత్తి నైపుణ్యానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొంది. దేశ వ్యూహాత్మక రవాణా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే కీలక ముందడుగుగా అభివర్ణించింది. చైనా సరిహద్దులోని వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ)కి సమీపంలో న్యోమా ఎయిర్‌ఫీల్డ్ ఉంది. సరిహద్దుకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో సైనికపరంగా దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇక్కడి ఎత్తైన ప్రాంతాల్లో గాలి సాంద్రత తక్కువగా ఉంటుంది. దీంతో విమానాలకు ఇంజిన్ పనితీరు, గాల్లోకి లేచే సామర్థ్యం తగ్గుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారీ రవాణా విమానాన్ని సురక్షితంగా దించడం సవాలుతో కూడుకున్న పని. రష్యా మూలాలున్న ఐఎల్-76ఎండీ నాలుగు ఇంజిన్ల భారీ రవాణా విమానం. సైనికులు, ఆయుధ సామగ్రి, ఇతర భారీ సరకులను మారుమూల ప్రాంతాలకు తరలించేందుకు వాయుసేన దీన్ని వినియోగిస్తోంది. న్యోమాలో ఈ విమానం ల్యాండింగ్ కావడం సరిహద్దు ప్రాంతాల్లో సైనిక అవసరాలకు వేగంగా స్పందించే భారత సామర్థ్యాన్ని చాటిందని రక్షణ రంగ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం

హైటెక్ సిటీలో ఆర్థాఫిన్‌టెక్ కార్యాలయాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ప్రపంచస్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం..

ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రపంచస్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలో పరిశోధన, అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యవంతమైన మానవ వనరుల తయారీకి రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్2047 విజన్‌లో భాగంగా గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్‌ను గమ్యస్థానంగా మారుస్తామని ఉద్ఘాటించారు. బ్యాంకింగ్, అంతర్జాతీయ చెల్లింపులు, డిజిటల్ వాలెట్లలో ఆర్థాఫిన్‌టెక్ సేవలు అందిస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

దీపావళి వేళ ప్రధాని మోదీ కీలక సందేశం.. ఈ ఏడాది ఎవరితో పండుగ జరుపుకోనున్నారో తెలుసా?

సైనికులను పరామర్శించడం తన దినచర్యలో భాగమని, ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తానని మోదీ స్పష్టం చేశారు. దేశ సైనికులు ఎంతో ధైర్యసాహసాలతో సరిహద్దులను కాపాడుతున్నారని, వారి సేవలు దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. తన వీడియో సందేశంలో 'నమస్కారం' అంటూ దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రధాని.. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని వివరించారు. ప్రధాని మోదీ ప్రతి ఏడాది దీపావళి సందర్భంగా సరిహద్దుల్లో విధులు నిర్వహించే సైనికులను కలుసుకుని వారితో పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ఈసారి కూడా సైనికులతో దీపావళి జరుపుకోనున్నట్లు ప్రకటించడంతో ఆయన సందేశం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ రక్షణలో సైనికుల త్యాగాలను గుర్తుచేస్తూ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ఎర్రుపాలెం-నంబూరు రైలు మార్గం 58.10 కి.మీ

తాడికొండ సమీపంలో అమరావతి రైల్వేస్టేషన్

ఇన్నర్ రింగ్ రోడ్డు కారణంగా ఎర్రుపాలెం-నంబూరు రైలు మార్గంలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి.

నాలుగు క్రాసింగ్ స్టేషన్లు, ఐదు హాల్ట్ స్టేషన్ల ఏర్పాటు చేయనున్నారు.



రాజధాని నగరం అమరావతి మీదుగా వెళ్లే ప్రతిపాదిత ఎర్రుపాలెం-నంబూరు రైలు మార్గంలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో ఖరారు చేసిన మార్గం 'ఇన్నర్ రింగ్ రోడ్డు'తో కలిసిపోవడంతో, రైల్వే అధికారులు ఈ మార్గాన్ని సర్దుబాటు చేశారు. దీనివల్ల అమరావతి రైల్వే స్టేషన్ కోసం నిర్ణయించిన స్థానాన్ని మార్చాల్సి వచ్చింది. తాజా మార్పుల ప్రకారం, ప్రధాన అమరావతి రైల్వే స్టేషన్‌ను తాడికొండ సమీపంలో నిర్మించనున్నారు. రైలు మార్గ పొడవు పెంపు : ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం (విజయవాడ-కాజీపేట మార్గంలో) వద్ద మొదలై, అమరావతి మీదుగా సాగే ఈ రైలు మార్గం, నంబూరు వద్ద విజయవాడ-గుంటూరు మార్గంతో కలుస్తుంది. మొదట ఈ మార్గం 56.53 కిలోమీటర్ల పొడవున ఉంటుందని భావించగా, తాజా మార్పులతో దీని మొత్తం పొడవు 58.10 కిలోమీటర్లకు పెరిగింది. గతంలో అమరావతి రైల్వే స్టేషన్‌ను నెకల్లు,పెదపరిమి మధ్య నిర్మించాలని అనుకోగా, ఇప్పుడు తాడికొండకు 5 కిలోమీటర్ల దూరంలో నిర్మించాలని నిర్ణయించారు.

క్రాసింగ్, హాల్ట్ స్టేషన్ల వివరాలు:

పెద్దాపురం, చెన్నారావుపాలెం, గొట్టుముక్కల, పరిటాల, కొత్తపల్లి, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావూరులలో రైల్వే స్టేషన్లను నిర్మించనున్నారు. వీటిలో పెద్దాపురం, పరిటాల, అమరావతి, కొప్పురావూరు స్టేషన్లు 'క్రాసింగ్ స్టేషన్లు'గా పనిచేస్తాయి. ఇది సింగిల్ ట్రాక్ మార్గం కాబట్టి, ఈ నాలుగు స్టేషన్లలో రెండు నుంచి మూడు అదనపు లైన్లు (లూప్ లైన్లు) ఏర్పాటు చేస్తారు. దీనివల్ల ఒక రైలును పక్కన ఆపి, మరో రైలు వెళ్లేందుకు వీలు కలుగుతుంది. చెన్నారావుపాలెం, గొట్టుముక్కల, కొత్తపల్లి, వడ్డమాను, తాడికొండలలో 'హాల్ట్ స్టేషన్లు' ఉంటాయి. ఇక్కడ కూడా సింగిల్ ట్రాక్ మాత్రమే ఉంటుంది. ప్రయాణికుల రైళ్లు ఇక్కడ ఆగి వెళ్తాయి, కానీ అదనపు ట్రాక్‌లు ఉండవు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రధాన రైల్వే మార్గం 58.10 కిలోమీటర్ల పొడవు ఉండగా, నాలుగు స్టేషన్లలో లూప్ లైన్లు, ఎర్రుపాలెం, నంబూరు వద్ద బైపాస్ లైన్లతో కలిపి మొత్తం 74 కిలోమీటర్ల మేర ట్రాక్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రైల్వే మార్గాన్ని గంటకు 160 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించేలా రూపొందిస్తున్నారు. కృష్ణా నదిపై నిర్మించే ప్రధాన వంతెన, దాని అనుసంధాన మార్గాలతో కలిపి మొత్తం 4.95 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ వంతెన పునాదిని రెండు ట్రాక్‌లకు సరిపడా సామర్థ్యంతో నిర్మిస్తున్నారు.

డిండికి నీళ్లు తీసుకురావడం సాధ్యం కాదు

మొదటి పేజి తరువాయి



గోదావరి నీళ్లను తీసుకువస్తేనే నల్లగొండ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అభిప్రాయపడ్డారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనులు చేపడితే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డ్యామేజ్ అయ్యిందని చెప్పుకొచ్చారు. ఇక, మహబూబ్ నగర్‌కు నీళ్లు ఇవ్వడానికే చాలా సమయం పడుతుందని, నల్లగొండకు నీళ్లు రావడం సాధ్యం కాదని తెలిపారు. ఈరోజు (శనివారం) డిండి రిజర్వాయర్‌ను కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత మాట్లాడుతూ.. బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి ఉల్వర, శివన్నగూడెంకు నేరుగా గోదావరి నీళ్లు ఇవ్వవచ్చని చెప్పారు. తాము తీసుకొచ్చిన ప్రతిపాదన ఎలాంటిదో, ఎంత ఉపయోగకరమైనదో ఈ జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలుసుకోవాలని అన్నారు. అవసరమైతే ఇంజినీర్లతో తనిఖీ చేయించుకోవాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ పనులు నత్తనడకన సాగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్ల సొరంగంలో కార్మికులు మృతిచెందారని ఆరోపించారు. గత ప్రభుత్వం టన్నెల్‌ను కొంత నిర్లక్ష్యం చేసిందని, అందుకు తాను క్షమాపణలు చెబుతున్నట్లు కవిత చెప్పుకొచ్చారు. గోదావరి, కావేరి నదుల అనుసంధానం తుపాకులగూడెం వద్దే జరగాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేసుగుర్రం అనుకుంటే కీలు గుర్రం అయ్యిందని, సీఎం రేవంత్ చెప్పిందే మళ్లీ మళ్లీ చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని, బీఆర్ఎస్ నిద్రమత్తును వదిలించాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను గెలిపించాలని కవిత కోరారు. మరోవైపు, పంటలు వేయొద్దంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమి ఇస్తుందో చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.

విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్.. ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సదస్సు ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానించడం ద్వారా చర్చలను వాణిజ్య, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా నడిపించాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం, సులభతరం అనే భరోసాను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, సెమికండక్టర్ రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ సదస్సులో మొత్తం 1,250 మందికి పైగా దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని అంచనా. వీరిలో 15 మంది విదేశీ మంత్రులు, 40 మందికి పైగా అంతర్జాతీయ వక్తలు, 350 మంది విదేశీ ప్రతినిధులు, 900 మంది భారతీయ ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్, నేపాల్, యూఏఈ, కెనడా, ఈజిప్ట్ వంటి అనేక దేశాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు, మంత్రులు హాజరుకానున్నారు. అలాగే, ప్రపంచ ఆహార కార్యక్రమం, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొంటారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఆరు కీలక అంశాలపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. వాణిజ్యం-పెట్టుబడులు, వ్యవసాయం-ఆహార భద్రత, నైపుణ్యాలు-అంతర్జాతీయ ఉపాధి, టెక్నాలజీ-భవిష్యత్ పరిశ్రమలు, స్వచ్ఛ ఇంధనం-సుస్థిర వృద్ధి వంటి అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. వ్యాపార సంస్థల మధ్య కొత్త ఒప్పందాలు, భాగస్వామ్యాలను ప్రోత్సహించేందుకు 400కు పైగా బిజినెస్ టు బిజినెస్ (బీటుబీ), ప్రభుత్వాలతో పరిశ్రమల సంప్రదింపుల కోసం బిజినెస్ టు గవర్నమెంట్ (బీటుజీ) సమావేశాలు ఏర్పాటు



చేశారు. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు వస్తుందని, రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

17 ఏళ్ల నిరీక్షణకు తెర.. కూకట్‌పల్లి ఫ్లాట్లపై సుప్రీం కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ఫేజ్-15లో ఇళ్ల కోసం గత 17 ఏళ్లుగా నిరీక్షిస్తున్న కొనుగోలుదారులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వివాదంలో ఉన్న 101 ఫ్లాట్లను ఈ నెల 23వ తేదీలోగా కొనుగోలుదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని తెలంగాణ హౌసింగ్ బోర్డును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ అరుణ్ పల్లితో కూడిన ధర్మాసనం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. వాయిదాల చెల్లింపుల్లో జాప్యం జరిగిన వారి నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయాలా? వద్దా? అనే అంశాన్ని హైకోర్టు తేల్చే వరకు వేచి చూడాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, వడ్డీ వివాదం తేలే వరకు కొనుగోలుదారులను ఇబ్బంది పెట్టకూడదని పేర్కొంటూ, తక్షణమే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. హైకోర్టులో కేసు పరిష్కారమయ్యే వరకు ఈ ఇళ్లను ఇతరులకు విక్రయించడం లేదా



బదిలీ చేయడం వంటి చర్యలు చేపట్టరాదని అటు హౌసింగ్ బోర్డుకు, ఇటు కొనుగోలుదారులకు న్యాయస్థానం ఆంక్షలు విధించింది. 2009లో హౌసింగ్ బోర్డు 'సంపూర్ణం' పథకం కింద కేపీహెచ్‌బీలో ఇళ్లను కేటాయించింది. తొలుత ఫ్లాట్ ధరను రూ.30.80 లక్షలుగా నిర్ణయించి, ఆ తర్వాత దానిని రూ.47.85 లక్షలకు పెంచడంతో వివాదం మొదలైంది. ర్మాణంలో జాప్యం, అదనపు ధరల వసూలుపై కొనుగోలుదారులు వినియోగదారుల ఫోరం నుంచి జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) వరకు న్యాయపోరాటం చేశారు. బోర్డు వైపు నుంచే జాప్యం జరిగిందని నిర్ధారించిన ఎన్‌సీడీఆర్‌సీ, కొనుగోలుదారుల నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయడం సమర్థనీయం కాదని గతంలో తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ హౌసింగ్ బోర్డు తొలుత హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా.. తమ వైపు నుంచి జరిగిన ఆలస్యానికి 6 శాతం వడ్డీ చెల్లిస్తామని, అయితే కొనుగోలుదారుల నుంచి మాత్రం 14 శాతం వడ్డీ వసూలుకు అనుమతించాలని బోర్డు కోరింది. బోర్డు వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, బాధితుల 17 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది.

బీజేపీ మన ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా డ్యామేజ్ చేసింది'- సోనియా గాంధీ విమర్శలు

మొదటి పేజి తరువాయి

తర్వాత కూడా వ్యవస్థలను పునరుద్ధరించడం అంత సులభం కాదని అభిప్రాయపడ్డారు. ఇందుకు కొంత సమయం పడుతుందని, రాజకీయ పార్టీల నుంచి గట్టి ప్రయత్నం అవసరమని చెప్పారు. ప్రజలు ప్రస్తుత అసహనానికి గురవుతున్నారని, దేశంలో జరుగుతున్న పరిణామాలను గుర్తిస్తున్నారని అన్నారు. అయినప్పటికీ తాను ఆశావాదంతో ఉన్నానని, దేశంలో మళ్లీ మంచి పాలన రావడాన్ని ప్రజలు స్వాగతిస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

ఎమర్జెన్సీపై ఇందిరా గాంధీ నిర్ణయం

1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీపై కూడా సోనియా గాంధీ తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆ 21 నెలల కాలంలో ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించినప్పటికీ, ఆ తర్వాత ఇందిరా గాంధీ పరిస్థితిని గుర్తించి ప్రజాస్వామ్య మార్గంలోనే ముందుకెళ్లారని చెప్పారు. ఎమర్జెన్సీ ముగిసిన తర్వాతే, ఆ సమయంలో జరిగిన పరిణామాల తీవ్రత తనకు పూర్తిగా అర్థమైందని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడంతో పాటు హెబియస్ కార్పస్ హక్కును కూడా నిలిపివేశారని గుర్తుచేశారు. అయితే అప్పటి చర్యలన్నీ రాజ్యాంగబద్ధంగానే జరిగాయని ఆమె వ్యాఖ్యానించారు. ఆ కాలం నాటి పరిస్థితులను ఇందిరా గాంధీ కోణంలో పరిశీలిస్తే, ఆమె ఎదుర్కొన్న సవాళ్లు అర్థమవుతాయని సోనియా అన్నారు. హింసాత్మక నిరసనలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా రవాణా వ్యవస్థలకు నిప్పు పెట్టడం, విస్తృత స్థాయిలో అశాంతి నెలకొనడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని వివరించారు. అంతేకాకుండా అధికార యంత్రాంగం, సాయుధ దళాలు ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించాలనే పిలుపులు కూడా వచ్చాయని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధించినప్పటికీ, ఆ తర్వాత ఇందిరా గాంధీ ప్రజాస్వామ్య ప్రక్రియకు తిరిగి వచ్చారని సోనియా గుర్తుచేశారు. పరిస్థితులను స్వయంగా సమీక్షించి 1977 మార్చిలో సార్వత్రిక ఎన్నికలకు పిలుపునిచ్చారని చెప్పారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన అరాచకాలు, దురాగతాలపై అనంతరం బహిరంగంగా విచారం వ్యక్తం చేసి క్షమాపణలు చెప్పారని తెలిపారు. గతంలో జరిగిన పరిణామాలను, ఆ తర్వాతే సరైన దృక్పథంతో విశ్లేషించగలమని సోనియా అభిప్రాయపడ్డారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన తప్పులను గుర్తించి ఎన్నికలకు వెళ్లిన విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.

తన ఆత్మకథలో ప్రేమకథ

ఇంటర్వ్యూలో తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' గురించి కూడా సోనియా గాంధీ మాట్లాడారు. ఈ పుస్తకం కేవలం తన వ్యక్తిగత ప్రేమకథ మాత్రమే కాదని, తన జీవితంలో చోటుచేసుకున్న అనేక కీలక పరిణామాలను వివరిస్తుందని చెప్పారు. మాజీ ప్రధాని, తన భర్త రాజీవ్ గాంధీతో పరిచయం, ఆయన కుటుంబంతో ఏర్పడిన అనుబంధం, ఆ కుటుంబం ద్వారా భారతదేశంతో తనకు ఏర్పడిన సంబంధం వంటి విషయాలను ఇందులో వివరించినట్లు తెలిపారు.



రాజీవ్ కుటుంబాన్ని, ఈ దేశాన్ని ప్రేమించడం మొదలుపెట్టిన తీరు ఇందులో ఉంటుందని చెప్పారు. రాజీవ్ గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు, ఆ త్యాగాల వెనుక ఉన్న లక్ష్యాలకు ముప్పు ఏర్పడటం, కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతున్న పరిస్థితులు తనను ప్రజా జీవితంలోకి వచ్చేలా చేశాయని సోనియా వెల్లడించారు. ఇంతకాలం తన జీవితంలోని ఈ విషయాల గురించి మాట్లాడాలనే ఆసక్తి తనకు లేదని, అయితే ఇప్పుడు వాటిని పుస్తక రూపంలో పంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరుతో వెలువడిన ఈ స్వీయచరిత్రలో సోనియా గాంధీ జీవిత ప్రయాణాన్ని వివరించారు. యుద్ధానంతర ఇటలీలో గడిపిన బాల్యం నుంచి భారతదేశానికి రావడం వరకు జరిగిన పరిణామాలను ఇందులో పొందుపరిచినట్లు ఆమె పేర్కొన్నారు.

ఇరాన్‌తో ట్రంప్ మరో యుద్ధానికి సిద్ధమా? అమెరికా రాజకీయాల్లో పెరుగుతున్న ఒత్తిడి!

మొదటి పేజి తరువాయి

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఎదురైన భారీ పరాజయం తర్వాత ట్రంప్ వైఖరిలో ఈ మార్పులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌తో యుద్ధం పట్ల అమెరికా ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత కూడా ఆయనపై ఒత్తిడి పెంచుతోంది. దీంతో మరోసారి సైనిక చర్యకు దిగాలా? లేక దౌత్యపరమైన పరిష్కారానికి ప్రయత్నించాలా? అనే విషయంలో వైట్‌హౌస్ సందిగ్ధంలో పడింది. మధ్యంతర ఎన్నికల్లో ఎదురైన ఎదురుదెబ్బకు ఇరాన్ యుద్ధం కూడా ఒక కారణమని ట్రంప్ అంగీకరించారు. అయితే, గురువారం మీడియాతో మాట్లాడుతూ అవసరమైతే ఇరాన్‌లో మిగిలిన లక్ష్యాలను కూడా ధ్వంసం చేయాల్సి రావచ్చని హెచ్చరించారు. శుక్రవారం అమెరికా బలగాలు ఇరాన్‌లోని ఖేష్మ్ ద్వీపంపై మరోసారి దాడులు నిర్వహించాయి. వీటిని స్వల్పస్థాయి దాడులుగా ట్రంప్ అభివర్ణించారు. ఇరాన్‌కు చెందిన క్షిపణి రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు అమెరికా వెల్లడించింది. మరోవైపు, ఖేష్మ్ ద్వీపంలోని సుజా ప్రాంతంలో రెండు క్షిపణులు పడినట్లు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ పేర్కొంది.

అణు కేంద్రాలపై దాడుల భయం.. ముందస్తు ఏర్పాట్లు

ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులు చేస్తే అణు కేంద్రాలు కూడా లక్ష్యంగా మారవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అణు కేంద్రాలకు సమీపంలోని ప్రజలకు అయోడిన్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అణు ప్రమాదం సంభవించినప్పుడు వెలువడే రేడియేషన్ ప్రభావం నుంచి థైరాయిడ్ గ్రంథిని కొంతవరకు రక్షించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడతాయి. ముఖ్యంగా బుషెహర్ నగరంలో ఆరోగ్య అధికారులు ఈ పంపిణీ చేపట్టినట్లు ఇరాన్‌కు చెందిన యంగ్ జర్నలిస్ట్స్ క్లబ్ తెలిపింది. అక్కడే దేశంలోని ఏకైక పనిచేస్తున్న అణు విద్యుత్ కేంద్రం ఉంది. మరోవైపు, భూగర్భంలో భారీ సొరంగాలు, రక్షణ వ్యవస్థలు ఉన్నాయని భావిస్తున్న పికాక్స్ మౌంటైన్ కేంద్రంపై అమెరికా దాడి చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు బ్రిటన్‌కు చెందిన టైమ్స్ పత్రిక కథనం పేర్కొంది. అయితే, అణు కేంద్రాలపై దాడులకు సంబంధించి అమెరికా నుంచి



అధికారిక ప్రకటన వెలువడలేదు.

హోర్ముజ్ జలసంధి దగ్గరే అసలు సమస్య

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలకు ప్రధాన కారణాల్లో హోర్ముజ్ జలసంధి ఒకటి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన ఈ మార్గాన్ని తిరిగి తెరవాలంటే అమెరికా క

అందోల్‌జోగిపేట మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

- ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల ప్రభుత్వ సాయం.

ప్రజా న్యూస్ నవంబర్ 07 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)

అందోల్‌జోగిపేట మున్సిపల్ పరిధిలోని వార్డులకు చెందిన పేద కుటుంబాలకు దీపావళి శుభదినాన ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లు కట్టుకునేందుకు ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వ సాయం అందనుంది.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టి బాబు), మున్సిపల్ కమిషనర్



తిరుపతి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కో-ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు,



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు. సొంత ఇంటి కల నెరవేరుతున్నందుకు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

కార్యకర్తలపై దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు..

- బాధిత కుటుంబానికి అండగా ఉంటాం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

- బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కూరాకుల సంతోష్ కుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ.. ధైర్యం, భరోసా

(సంగారెడ్డి మండలం) నవంబర్ 7 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సదాశివపేట మండలం సూరారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కూరాకుల సంతోష్ కుమార్ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ దుర్భాషలాడుతూ, చంపేస్తానని బెదిరించడంతో భయాందోళనకు గురైన బాధిత కుటుంబాన్ని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు పరామర్శించారు.

ఈ ఘటనపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూరారం గ్రామానికి వెళ్లి సంతోష్ కుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.రాజకీయ కక్షలతో వ్యక్తిగత దాడులకు దిగడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయాలు ప్రజాస్వామ్యబద్ధంగా



ఉండాలి తప్ప, బెదిరింపులు, దౌర్జన్యాలకు తావుండకూడదని స్పష్టం చేశారు. కార్యకర్తల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను సహించేది లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, గొల్లగూడెం సర్పంచ్ మునిగే నవీన్, కౌన్సిలర్ కలియుముద్దీన్, మాజీ



ఎంపీటీసీ శివకుమార్, మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు నిజామొద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, మాజీ సర్పంచ్ సలావుద్దీన్, శ్రీహరి, నాయకులు రమేష్, రాందాస్, రాజు గౌడ్, బిక్షపతి, యూసుఫ్, మనోహర్, నజీర్ పటేల్, సర్వేశ్వర్, మల్లేశం, బందెయ్య, ఇలియాస్, కమురుద్దీన్, అలీముద్దీన్, తుల్జయ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణ అభివృద్ధే లక్ష్యం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

రూ.55 లక్షలతో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం





(సంగారెడ్డి మండలం) నవంబర్ 7 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సంగారెడ్డి పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ తెలిపారు.సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డు సప్తగిరి కాలనీలో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను, 35వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీలత శ్రీశైలం, నర్సమ్మ ప్రసాద్, సంగీత, మహేష్, సతీష్ రెడ్డి, వంశీ, శైలేష్ రెడ్డి, రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు సురేష్, కిరణ్, రమేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలి

- కరువు మండలాలకు నిధులు కేటాయించాలి పేదలకు 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

(సంగారెడ్డి మండలం) నవంబర్ 7 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రతి కొనుగోలు కేంద్రానికి రైస్ మిల్లులను కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేడు సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో పత్తి, వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. ఎకరాకు మూడు క్వింటాళ్ల పత్తి కూడా సరిగా దిగుబడి రావడం లేదని, రైతులు పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పత్తి క్వింటాల్‌కు రూ.9,500 మద్దతు ధర చెల్లించాలని, పంట దిగుబడి లేక అప్పుల పాలవుతున్న కౌలు రైతులను తక్షణమే ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన కౌలు రైతులకు ఎకరాకు



రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

సంగారెడ్డి జిల్లాలోని 28 మండలాలకు వెంటనే కరువు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, జిల్లా వ్యాప్తంగా ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో సీపీఎం నాయకులు నర్సిములు, యాదగిరి, రాజయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్. నవంబర్.7 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

హైదరాబాద్ లోని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా దీపావళి పండగ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ కుక్కే సుబ్రహ్మణ్య స్వామి వారి ప్రసాదాని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ బీఆర్ఎస్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, బీఆర్ఎస్ యువ నాయకులు శ్రీశైలం యాదవ్, మరియు తదితరులు పాల్గొన్నారు..

కుత్బుల్లాపూర్నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్. నవంబర్.7 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

చిన్ననాటి స్నేహితుడు మల్లికార్జున అన్న సంగపు సాంగ శివ రావు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై, వారి చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో హోటళ్లు, గెస్ట్ హౌస్‌లకు పోలీస్ కమిషనర్ కీలక ఆదేశాలు!

విదేశీయులు బస చేస్తే 24 గంటల్లో వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిందే.. నిబంధనలు ఉల్లంఘిస్తే మూడేళ్ల జైలు శిక్ష లేదా రూ.3 లక్షల జరిమానా!



విశాఖపట్నం, నవంబర్ 07: ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు.

విశాఖపట్నం నగర పరిధిలోని హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు, హాస్టళ్లు, హోమ్‌స్టేలు, పేయింగ్ గెస్ట్ వసతి గృహాల నిర్వాహకులకు పోలీస్ కమిషనర్ డా. శంకబ్రత బాగ్చి (ఐపీఎస్) కీలక సూచనలు జారీ చేశారు. తమ వద్ద బస చేసే విదేశీ పౌరులు, ఓ సి ఐ కార్డుదారుల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. విదేశీయులు వచ్చిన 24 గంటల్లోపు వారి రాక వివరాలు, వెళ్లిపోయిన 24 గంటల్లోపు నిష్క్రమణ వివరాలను ఫారమ్-××× ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలి. ఇప్పటివరకు పోర్టల్ లాగిన్ వివరాలు పొందని సంస్థలు వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. విదేశీ పౌరుల వివరాల నమోదు, ఇమ్మిగ్రేషన్ పర్యవేక్షణ, జాతీయ భద్రత దృష్ట్యా ఈ నిబంధనలను ప్రతి సంస్థ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

కౌంటింగ్ వేళ..

వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి హౌస్ అరెస్ట్



ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ముందుజాగ్రత్త చర్యగా కర్నూలు జిల్లాకు చెందిన వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు.నందికొట్కూరులోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రానికి వెళ్లేందుకు సిద్ధార్థ్ రెడ్డి తన ఇంటి నుంచి బయలుదేరారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు భారీగా ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. ఆయన బయటకు రాగానే అడ్డుకుని, హౌస్ అరెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆయన ఇంటి వద్ద స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పరిషత్ ఎన్నికల పోలింగ్ జరిగిన రోజున కూడా శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిని గృహ నిర్బంధం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు కౌంటింగ్ సందర్భంగా కూడా ఎలాంటి ఘర్షణలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, కీలక నేతలను కౌంటింగ్ కేంద్రాల వద్దకు రాకుండా కట్టడి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్తతలు మినహా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగానే సాగుతోంది.

చీకట్లను పారద్రోలి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలి..

సంగారెడ్డి జిల్లా ,నియోజవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దీపావళి శుభాకాంక్షలు!



(సంగారెడ్డి మండలం) నవంబర్ 7 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సంగారెడ్డి జిల్లా , నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య, సురక్షితంగా జరుపుకోవాలని కోరారు.ప్రజల ఇళ్లలో ఆనందాల వెలుగులు నిండాలని, చింత ప్రభాకర్ ఆకాంక్షించారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి..

ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



హైదరాబాద్ ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 7 :

(ప్రజా న్యూస్ నెట్‌వర్క్) అంధకారంపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగను ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు ఎమ్మెల్యే దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని కోరుకున్నారు.ప్రతి ఇల్లు ఆనందాల దీపాలతో ప్రకాశించాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సమాజంలో ప్రేమాభిమానాలు, సోదరభావం మరింత పెంపొందించుకుంటూ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మరోసారి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన వ్యాపారాలకు ప్రోత్సాహం..

షాపుల ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆగం పాండు ముదిరాజ్



కుత్బుల్లాపూర్, నవంబర్ 7 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ..

దీపావళి పండుగను పురస్కరించుకుని బాచుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన టపాసుల (క్రాకర్స్) దుకాణంతో పాటు చాయ్ బంక్‌ను బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాండు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతనంగా వ్యాపారాలు ప్రారంభించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపారాలు ఏర్పాటు కావడం వల్ల ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులోకి రావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం యూత్ అసోసియేషన్ సభ్యులు, పలువురు యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

దుకాణం బాగా నడుపు.. అమ్మను మంచిగా చూసుకో

– అమ్మని పట్టించుకోవడం లేదని నాకు తెలిస్తే.. చెంప పగులగొడుతా
– చిరు వ్యాపారిని సుతిమెత్తగా హెచ్చరించిన జగ్గారెడ్డి
– సంగారెడ్డి గంజ్ మైదాన్ వద్ద కల్లు కాంపౌండ్ లో మిర్చీ దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తితో జగ్గారెడ్డి ముచ్చట
– దుకాణంలో సామాన్లు తెచ్చుకోవడానికి రూ. 10వేల సాయం



(సంగారెడ్డి మండలం) నవంబర్ 7 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సంగారెడ్డి గంజ్ మైదాన్ ప్రాంతాన్ని శనివారం జగ్గారెడ్డి పరిశీలించారు. తన కుమారుడి వివాహ వేడుక ఏర్పాట్లకు సంబంధించి... గంజ్ మైదాన్ లో చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న కళ్ళు కాంపౌండ్ లోకి వెళ్లారు. అక్కడ మిర్చీలు అమ్ముతున్న వ్యక్తితో జగ్గారెడ్డి సరదాగా ముచ్చటించారు. " గతంలో సైకిల్ పుల్లలకు మాంసం పెట్టి, సీకులు కాల్చి ఇచ్చేవారు కదా? ఇప్పుడు మటన్ సీకులు తయారు చేయడం లేదా? "అంటూ జగ్గారెడ్డి అడిగారు. ఇప్పుడు సీకులు తయారు చేయడం లేదని, మిర్చీలు అమ్ముతున్నానని ఆ చిరు వ్యాపారి చెప్పారు.

అమ్మ ఎలా వుంది అని అడిగిన జగ్గారెడ్డి

అమ్మ ఎలా ఉంది.. అంటూ ఆ చిరు వ్యాపారిని జగ్గారెడ్డి అడిగారు. దుకాణం మంచిగా అభివృద్ధి చేసుకోవడానికి కూడా సాయం చేస్తానన్నారు. ఇంతలో పక్కనున్న వ్యక్తి ఒకరు.. అమ్మను సరిగా చూసుకోమని అతడికి చెప్పండి అంటూ జగ్గారెడ్డికి సూచించారు.ఈ విషయమై స్పందించిన జగ్గారెడ్డి... "అమ్మను మంచిగా చూసుకోవడానికి ఏం రోగం రా మీకు. ఇదిగో ఈ రూ. 10వేలు తీసుకో. దుకాణంలోకి కావాల్సిన వస్తువులు తెచ్చుకో. దుకాణం బాగా నడుపు. అమ్మను మంచిగా చూసుకో. అమ్మని పట్టించుకోవడంలేదని నాకు తెలిస్తే చెంప పగుల గొడుతా " అంటూ సుతిమెత్తగా జగ్గారెడ్డి హెచ్చరించారు.

చామలేడులో శ్రీ రక్ష ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరశీ విజయవంతం

- రక్తదానమే మహాదానం శ్రీరక్ష ట్రస్ట్ సేవకు చామలేడు గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామస్తుల హర్షం....
- ప్రాణదాతలుగా నిలిచిన 35 మంది యువకుల రక్తదానం

గుర్రంపోడు, నవంబర్ 7,(ప్రజా న్యూస్ రిపోర్టర్)

నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలో శ్రీ రక్ష ట్రస్ట్ నల్లగొండ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని శనివారం రోజున నిర్వహించారు. ఈ శిబిరానికి చామలేడు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన కొప్పోలు, చామలోని బావి తదితర ప్రాంతాల నుంచి యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. శ్రీ రక్ష ట్రస్ట్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 35 మంది యువకులు బ్లడ్ డొనేషన్ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇస్రో సైంటిస్ట్ సాయి ధీరజ్ కౌశిక్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త అన్నేపర్తి శివాజీ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా శివాజీ శర్మ మాట్లాడుతూ.. బ్లడ్ డొనేషన్ ప్రాణదానంతో సమానమని కొనియాడారు. సైంటిస్ట్ సాయి ధీరజ్ కౌశిక్ మాట్లాడుతూ.. సోషల్ సర్వీస్‌లో యువత ఎల్లప్పుడూ ముందుండాలని, శ్రీ రక్ష ట్రస్ట్ నల్లగొండ వారు ఇలాంటి ఉదారతతో కూడుకున్న క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.కార్యక్రమంలో మాజీ





ఎంపిటిసి దోటి చంద్రమౌళి, వార్డ్ మెం బర్లు ఆవుల రాంబాబు, పగిళ్ల . రమేష్ (డీలర్), దోటి శ్రీను సి ఏ, ఎస్కే సిరాజ్ & మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, దోటి. గణేష్ మండల టిఆర్ఎస్ నాయకులు, దోటి. భూషయ్య మండల టిఆర్ఎస్ నాయకులు ఆవుల.సైదులు, దాము యాలాద్రి, దోటి.శ్రీను,దాము లింగస్వామి, జక్కుల శివ, మామిళ్ళ శ్రీకాంత్, సిలువేరు గోవర్ధన్, ఇటికాల శివాజీ, పల్లెబోయిన శ్రీనాథ్, మామిళ్ళ. పరశురాం, ఆవుల.విజయ్, పగిళ్ల రాంబాబు, చిలువేరు.యాలాద్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి శ్రీ రక్ష ట్రస్ట్ ఫౌండర్ శ్రీకాంత్ యాదవ్, ట్రస్ట్ ప్రతినిధులు హరీష్, రాజు, ప్రదీప్, స్వామి ఆర్గనైజర్లుగా వ్యవహరించారు

బాలికల పాఠశాల అభివృద్ధికి రూ.30 లక్షలు!

- నవంబర్ 20లోగా పనులు పూర్తి చేయాలి: కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్
- విద్యార్థులతో ముచ్చటించి విద్యా ప్రమాణాలను పరిశీలించిన కలెక్టర్

హుజూర్‌నగర్ పట్టణం, నవంబర్ 7, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :

హుజూర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.30 లక్షలు మంజూరు చేయగా, చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పరిశీలించారు. నెక్ట్ జనరేషన్ సూర్యాపేట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చేపడుతున్న సివిల్ వర్క్స్, మేజర్, మైనర్ మరమ్మతు పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మైదానాన్ని సమం చేసి బేస్‌బాల్, వాలీబాల్ క్రీడలకు అవసరమైన కోర్టులను సిద్ధం చేయాలని సూచించారు. కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిన అన్ని అభివృద్ధి పనులను నవంబర్ 20వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తొమ్మిదో తరగతి విద్యార్థుల వద్దకు వెళ్లి పాఠ్యాంశాలను





చదివించి ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు విద్యా ప్రమాణాలు, క్రీడా సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ పర్యటన ద్వారా స్పష్టమైంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాడి నర్సిరెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్, డీఈ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాలుగేళ్లయినా పూర్తికాని జాతీయ రహదారి అభివృద్ధి పనులు!

- భూసేకరణ పూర్తయినా బస్‌స్టాండ్లు, జంక్షన్లు ఎక్కడ?
- డ్రైనేజీలు, సర్వీస్ రోడ్లు అసంపూర్తి.. ప్రమాదాల మధ్య ప్రయాణం

మోతే మండలం, నవంబర్ 7, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, మండల ప్రతినిధి యల్లారెడ్డి :

సూర్యాపేటఖమ్మం 365 జాతీయ రహదారి నిర్మాణం పూర్తయి నాలుగేళ్లు గడుస్తున్నా ప్రయాణికులు, స్థానిక ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదు. రహదారి వెంట ఉన్న మామిళ్లగూడెం, హుసేనాబాద్, నామవరం, చందుపట్ల గ్రామాల వద్ద జంక్షన్లు, బస్‌స్టాండ్ల నిర్మాణం కోసం అప్పట్లోనే అధికారులు భూసేకరణ చేపట్టి భూ నిర్వాసితులకు నష్టపరిహారం కూడా చెల్లించారు. అయినప్పటికీ నేటికీ ఆయా ప్రాంతాల్లో జంక్షన్ల అభివృద్ధి, బస్‌స్టాండ్ల నిర్మాణ పనులు పూర్తి కాలేదు. ప్రధాన కూడళ్లలో బస్‌స్టాండ్లు లేకపోవడంతో ప్రయాణికులు రోడ్డుపైనే నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఎండ, వానలకు ఇబ్బందులు పడుతున్నారు. భూసేకరణ పూర్తయినా అభివృద్ధి పనులు ముందుకు సాగకపోవడంపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రహదారికి ఇరువైపులా నిర్మించాల్సిన డ్రైనేజీ కాలువలు, సర్వీస్ రోడ్ల పనులు కూడా అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వర్షపు నీరు రహదారిపైకి చేరి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ రోడ్లు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని, ప్రమాదాల ముప్పు పొంచి ఉందని ఆందోళన చెందుతున్నారు. ప్రజల సౌకర్యం కోసం భూములు సేకరించి నష్టపరిహారం చెల్లించినప్పటికీ పనులు ఎందుకు పూర్తికావడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిలిచిపోయిన బస్‌స్టాండ్లు, జంక్షన్లు, డ్రైనేజీ కాలువలు, సర్వీస్ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మోతే మండల పరిధిలోని గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఏడేళ్ల నిరీక్షణ.....

- తేనెపల్లి తండా గ్రామపంచాయతీకీ ఇప్పటికి దక్కని రేషన్ దుకాణం

(ప్రజా న్యూస్ నెట్వర్క్ nov - 07 గుర్రంపోడు)

మండలం కేంద్రం లోని తేనేపల్లి తండా గత ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి ఏడేళ్లు గడుస్తున్నా, కనీస సౌకర్యాలైన రేషన్ దుకాణం కూడా ఏర్పాటు కాకపోవడంతో తేనేపల్లి తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేరుకే గ్రామ పంచాయతీ అయినప్పటికీ, రేషన్ సరుకుల కోసం తండావాసులు నేటికీ పొరుగు గ్రామానికి పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంది.
3.5 కిలోమీటర్ల నరకయాతన:
తేనేపల్లి తండా గ్రామ పంచాయతీ పరిధిలో 400కు పైచిలుకు రేషన్ కార్డులు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఇన్ని కార్డులు ఉన్న గ్రామంలో ప్రత్యేకంగా రేషన్ షాప్ ఉండాలి. కానీ, నేటికీ తండాలో దుకాణం మంజూరు కాకపోవడంతో ప్రజలు సుమారు 3.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న తేనేపల్లి గ్రామానికి వెళ్లాల్సి వస్తోంది. వృద్ధులు, మహిళలు, కూలీలు ఎండనకా, వాననకా ఇంత దూరం కాలినడకన వెళ్లి బియ్యం మోసుకురావడం గగనంగా మారింది.ఆపద్బాంధవుడిలా సర్పంచ్ చొరవ:తండా ప్రజలు పడుతున్న ఈ కష్టాలను చూడలేక గ్రామ సర్పంచ్ రజిత జవహర్‌లాల్ మానవత్వంతో ముందుకు వచ్చారు. ప్రతి నెలా రేషన్ పంపిణీ సమయంలో తన సొంత ఖర్చులతో ట్రాక్టర్ ఏర్పాటు చేసి, తండావాసులను తేనేపల్లికి తీసుకెళ్లి బియ్యం ఇప్పించి తిరిగి గ్రామానికి తీసుకొస్తున్నారు. అయితే ఇది తాత్కాలిక పరిష్కారం మాత్రమేనని, శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.
అధికారులకు విన్నవించినా స్పందన కరువు:తండాలో కొత్త రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో జరిగిన 'ప్రజా పాలన' కార్యక్రమంలో దరఖాస్తు అందజేశారు. అంతేకాకుండా ఆర్డీవో (=ణూ), ఎమ్మార్వో (వీ=ూ) కార్యాలయాల చుట్టూ తిరిగి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ అధికారుల నుండి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం పట్టించుకోలేదు ఈసారైనా
ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి చొరవ చూపాలి:ఇప్పటికైనా నాగార్జునసాగర్ శాసనసభ్యులు, తమ ప్రియతమ నాయకులు శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి గారు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని సర్పంచ్ రజిత



జవహర్‌లాల్ మరియు తండా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే తేనేపల్లి తండాలోనే నూతన రేషన్ షాప్ మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దుగ్గెపల్లి ప్రజలకు ఉచిత వైద్య సేవలు

- కామినేని ఆసుపత్రి సహకారంతో వైద్య శిబిరం

- సోమవారం ఆసుపత్రికి ఉచిత బస్సు సౌకర్యం



త్రిపురారం మండలం, నవంబర్ 7, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ గాసిరాం :
దుగ్గెపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ మేకల వెంకట్ ప్రత్యేక చొరవతో కామినేని ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు షుగర్, బీపీ, మోకాళ్ల నొప్పులు, వెన్నెముక సమస్యలు, కంటి చూపు సమస్యలు, దగ్గు, దమ్ము, ఆయాసం తదితర ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, కంటి వైద్యం, జనరల్ సర్జరీ, డెంటల్ వైద్య సేవలు అందుబాటులో ఉంచారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి సోమవారం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి ఉచితంగా కామినేని ఆసుపత్రికి తీసుకెళ్లి, అవసరమైన వైద్య పరికరాలు అందించిన తర్వాత తిరిగి గ్రామానికి తీసుకురానున్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సేవలను ఏర్పాటు చేసిన సర్పంచ్ మేకల వెంకట్‌ను స్థానికులు అభినందించారు. గ్రామ ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

225 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు వితరణ!

- రూ.56,250 అందజేసిన ఎస్‌టీయూ, ప్రాణిక్ హీలింగ్ యోగ సంస్థ

- విద్యార్థుల భవిష్యత్తుకు దాతల భరోసా: మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

హుజూర్‌నగర్ పట్టణం, నవంబర్ 7, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు పరీక్ష ఫీజు భారం కాకుండా ఉండేందుకు ఎస్‌టీయూ సంఘం, ప్రాణిక్ హీలింగ్ యోగ సంస్థ సంయుక్తంగా ముందుకొచ్చి చేయూతనందించాయి. హుజూర్‌నగర్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 225 మంది విద్యార్థులకు సంబంధించిన రూ.56,250 ఎస్ఎస్సీ బోర్డు పరీక్ష ఫీజును దాతలు అందజేశారు. ఎన్ఎస్పీ క్యాంప్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజును అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, ప్రతి విద్యార్థి పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి తాము ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తామని తెలిపారు. ఎస్‌టీయూ సంఘం నాయకుడు పాలూరి అంజయ్య, ప్రాణిక్ హీలింగ్ యోగ సంస్థ ప్రతినిధి యరగాని రామకృష్ణ ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. మండల విద్యాధికారి బి. సైదా దాతల సేవాగుణాన్ని అభినందించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ సహాయం అందేలా దాతలు ఆయా పాఠశాలలకు వెళ్లి ప్రధానోపాధ్యాయులకు ఫీజు మొత్తాన్ని అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు మరింతగా సహకరించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహబూబ్ జానీ, నర్సిరెడ్డి, ఎస్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి అత్తి వెంకటేశ్వర్లు, ఆర్. శ్రీనివాసరావు, కె.వి. సత్యనారాయణ, కర్నె వెంకటేశ్వరరావు, పీఆర్‌టీయూ నాయకుడు వేముల



శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటయ్య, బాలు, నాగమణి, దేవిశెట్టి రవి, జయప్రద, శైలజ, జయమ్మ, అరుణ, నాగలత, లక్ష్మీ నరసయ్య, జావేద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై

నోముల భగత్ అవగాహన

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు కీలకం



త్రిపురారం మండలం, నవంబర్ 07, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ గాసిరాం :
త్రిపురారం మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్, ఆల్ఫా ప్రైవేటు పాఠశాలల సిబ్బందిని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమని, పట్టభద్రులు తమ బాధ్యతను గుర్తించి గడువులోగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన వారందరూ ఓటర్లుగా నమోదైతేనే ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరం లక్ష్మీకృష్ణ, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, దస్తగిరి, నగిరి వెంకన్న, జంగిలి రామలింగయ్య, లకుమాల మధుబాబు, రామకృష్ణ, అశోక్, ఆల్ఫా పాఠశాల ప్రిన్సిపల్ ఎం.డి. సలీం, లిటిల్ ఫ్లవర్ ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్, ఉపాధ్యాయులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ పోరాటం

- కనీస వేతనాలు, పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

- గ్రామపంచాయతీ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

మఠంపల్లి మండలం, నవంబర్ 7, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను తెలిపారు. శనివారం మండల కేంద్రంలో అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత, సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల గ్రామపంచాయతీ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మేడి దేవదానం, అధ్యక్షుడిగా ఇంటి రవి, ప్రధాన కార్యదర్శిగా గుండెపంగు వీరస్వామి, ఉపాధ్యక్షులుగా మంగళపల్లి మైసయ్య, అమరవరపు సంతోషం, సహాయ కార్యదర్శులుగా మాలోత్ లక్ష్మణ్, వినోద్, కోశాధికారిగా మామిడి అంజయ్య, సభ్యుడిగా గురువ రెడ్డిని ఎన్నుకున్నారు. కార్మికుల ఐక్యతను కాపాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు ఇంటి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఏ. కోటేశ్వరి, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



పులివెందులలో వైసీపీకి మరో షాక్..

జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్న టీడీపీ



జడ్పీటీసీ విజయంతో టీడీపీ శ్రేణుల్లో మిన్నంటిన సంబరాలు
వైసీపీకి దాని కంచుకోట అయిన పులివెందులలో మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అక్కడ పరాజయం పాలైన వైసీపీ... తాజాగా పరిషత్ ఎన్నికల్లోనూ ఓటమిని చవిచూసింది. ఈరోజు జరుగుతున్న ఓట్ల లెక్కింపులో పులివెందుల జడ్పీటీసీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది.పులివెందుల జడ్పీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి భారతి విజయం సాధించారు. ఆమె తన సమీప వైసీపీ అభ్యర్థిపై 1,463 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కొన్ని రోజుల క్రితం జరిగిన పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లోనూ టీడీపీ ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు జడ్పీటీసీ ఎన్నికల్లోనూ అదే ఫలితం పునరావృతం కావడంతో వైసీపీ శ్రేణులు తీవ్ర నిరాశలో మునిగిపోయాయి.మున్సిపాలిటీ తర్వాత ఇప్పుడు పరిషత్ ఎన్నికల్లోనూ విజయం సాధించడంతో పులివెందుల టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పార్టీ నేతలు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. వరుస విజయాలతో టీడీపీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది.

మోడల్ స్కూల్‌లో పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల నియామకం

- హిందీ బోధనకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

- ఈ నెల 10 సాయంత్రం 4 గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలి



మఠంపల్లి మండలం, నవంబర్ 7, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :
మఠంపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6 నుంచి 10వ తరగతి వరకు హిందీ బోధించేందుకు గంటల ప్రాతిపదికన పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి. శంకర్ నాయక్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు విద్యార్హత ధ్రువపత్రాలను జతచేసి ఈ నెల 10వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటల్లోగా పాఠశాలలో సమర్పించాలని సూచించారు. నియామకానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం 9704232375 నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.

17 ఏళ్ల నిరీక్షణకు తెర..

కూకట్‌పల్లి ఫ్లాట్లపై సుప్రీం కీలక ఆదేశాలు



కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (ఖూనదీ) ఫేజ్-15లో ఇళ్ల కోసం గత 17 ఏళ్లుగా నిరీక్షిస్తున్న కొనుగోలుదారులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వివాదంలో ఉన్న 101 ఫ్లాట్లను ఈ నెల 23వ తేదీలోగా కొనుగోలుదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని తెలంగాణ హౌసింగ్ బోర్డును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ అరుణ్ పల్లిలతో కూడిన ధర్మాసనం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.వాయిదాల చెల్లింపుల్లో జాప్యం జరిగిన వారి నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయాలా? వద్దా? అనే అంశాన్ని హైకోర్టు తేల్చే వరకు వేచి చూడాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, వడ్డీ వివాదం తేలే వరకు కొనుగోలుదారులను ఇబ్బంది పెట్టకూడదని పేర్కొంటూ, తక్షణమే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. హైకోర్టులో కేసు పరిష్కారమయ్యే వరకు ఈ ఇళ్లను ఇతరులకు విక్రయించడం లేదా బదిలీ చేయడం వంటి చర్యలు చేపట్టరాదని అటు హౌసింగ్ బోర్డుకు, ఇటు కొనుగోలుదారులకు న్యాయస్థానం ఆంక్షలు విధించింది. 2009లో హౌసింగ్ బోర్డు 'సంపూర్ణం' పథకం కింద కేపీహెచ్‌బీలో ఇళ్లను కేటాయించింది. తొలుత ఫ్లాట్ ధరను రూ. 30.80 లక్షలుగా నిర్ణయించి, ఆ తర్వాత దానిని రూ. 47.85 లక్షలకు పెంచడంతో వివాదం మొదలైంది. నిర్మాణంలో జాప్యం, అదనపు ధరల వసూలుపై కొనుగోలుదారులు వినియోగదారుల ఫోరం నుంచి జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) వరకు న్యాయపోరాటం చేశారు. బోర్డు వైపు నుంచే జాప్యం జరిగిందని నిర్ధారించిన ఎన్‌సీడీఆర్‌సీ, కొనుగోలుదారుల నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయడం సమర్థనీయం కాదని గతంలో తీర్పునిచ్చింది.ఈ తీర్పును సవాలు చేస్తూ హౌసింగ్ బోర్డు తొలుత హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా.. తమ వైపు నుంచి జరిగిన ఆలస్యానికి 6 శాతం వడ్డీ చెల్లిస్తామని, అయితే కొనుగోలుదారుల నుంచి మాత్రం 14 శాతం వడ్డీ వసూలుకు అనుమతించాలని బోర్డు కోరింది. బోర్డు వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, బాధితుల 17 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది.

హైదరాబాద్‌లో అడుగంటుతున్న భూగర్భ జలాలు..

తాగునీటి లభ్యతపై ఆందోళన!



భాగ్యనగరానికి నీటి గండం పొంచి ఉంది. హైదరాబాద్, దాని చుట్టుపక్కల మున్సిపల్ ప్రాంతాల్లో భూగర్భ జల మట్టాలు ప్రమాదకర స్థాయిలో పడిపోతున్నాయి. వర్షాభావ పరిస్థితులు, బోరుబావులపై ఆధారపడటం పెరగడంతో రాబోయే నెలల్లో తాగునీటి లభ్యతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. తెలంగాణ భూగర్భ జల శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, 2026 సెప్టెంబర్, అక్టోబర్ నెలల మధ్య కేవలం ఒక్క నెలలోనే నగరంలో సగటు భూగర్భ జల మట్టం 1.01 మీటర్ల మేర పడిపోయింది.భూగర్భ జల శాఖ అక్టోబర్ నివేదిక ప్రకారం, గ్రేటర్ హైదరాబాద్ (+ఎవీజ), సైబరాబాద్ (జవీజ), మల్కాజ్‌గిరి (వీవీజ) కార్పొరేషన్ల పరిధిలో సెప్టెంబర్‌లో భూమికి 11.58 మీటర్ల లోతులో ఉన్న నీటి మట్టం, అక్టోబర్ నాటికి 12.59 మీటర్లకు పడిపోయింది. గతేడాది అక్టోబర్ 2025లో ఇదే ప్రాంతంలో సగటు నీటి మట్టం కేవలం 5.42 మీటర్ల లోతులోనే ఉండగా, ఈ ఏడాది ఏకంగా 7.17 మీటర్లు పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నగరంలోని 46 మండలాల్లో 107 పీజోమీటర్ల ద్వారా ఈ వివరాలను సేకరించినట్లు 'ది హిందూ' తన కథనంలో పేర్కొంది.నగరంలోని పలు ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. కూకట్‌పల్లిలో అత్యధికంగా 22.88 మీటర్ల లోతుకు నీటి మట్టం పడిపోగా, శంకర్‌పల్లిలో 21.81 మీటర్లు, మేడిపల్లిలో 20.31 మీటర్ల లోతులో నమోదైంది. అమీర్‌పేట, కుత్బుల్లాపూర్, సరూర్‌నగర్, పటాన్‌చెరు, ఉప్పల్ వంటి ప్రాంతాల్లోనూ నీటి మట్టాలు 15 మీటర్లకు పైగా లోతుకు చేరాయి.ఈ దుస్థితికి ప్రధాన కారణం వర్షాభావమే. జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు హైదరాబాద్ పట్టణ ప్రాంతంలో సాధారణ వర్షపాతం 729 మి.మీ. కాగా, కేవలం 484 మి.మీ. వర్షం మాత్రమే కురిసింది. ఇది సుమారు 34% లోటు. భూగర్భ జలాలు అడుగంటడంతో ప్రజలు వాటర్ ట్యాంకర్లపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (ఎవీజబూదీ) అక్టోబర్ 2025లో 87,056 ట్యాంకర్లను సరఫరా చేయగా, ఈ ఏడాది అక్టోబర్‌లో ఆ సంఖ్య 2,20,887కి చేరింది. ఇది సుమారు 153.7% పెరుగుదల.ఈ నేపథ్యంలో, అక్రమ బోరుబావులపై హైడ్రా చర్యలు చేపట్టింది. మరోవైపు, నీటి వృథాను అరికట్టేందుకు ఎవీజబూదీ 'పానీ' (ఖూఖూచీ×) అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. "ప్రతి ఒక్కరూ రోజుకు 20 నుంచి 25 లీటర్ల నీటిని ఆదా చేస్తే, మన కార్యకలాపాలకు ఆటంకం లేకుండా నీటిని పొదుపు చేయవచ్చు" అని ఎవీజబూదీ మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి సూచించారు. వర్షపు నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ వంటి చర్యలు చేపట్టాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పెద్దపులినాగారంలో జరిగే సదర్ ఉత్సవాలకు

మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్,కి సర్పంచ్ వినోద్ రాథోడ్ కి ఆహ్వానం



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో జరిగే సదర్ ఉత్సవాలకు... మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ, కుండే వెంకటేష్ కి, మరియు పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ కి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో పెద్ద ఎత్తున సదర్ పండుగ నిర్వహించనున్న సందర్భంగా తప్పకుండా విచావలసిందిగా విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమంలో....మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్, మోహన్ రాథోడ్,కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

దీపావళి టపాసుల విక్రయాల్లో భద్రత తప్పనిసరి

– అనుమతులు పొందిన వ్యాపారులే టపాసుల స్టాళ్లు ఏర్పాటు చేయాలి
– అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి: ఎస్సై నరేష్

హుజూర్‌నగర్ మండలం, నవంబర్ 7, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :

దీపావళి పండుగను పురస్కరించుకుని హుజూర్‌నగర్ పట్టణంలో టపాసుల విక్రయాలు నిర్వహించే వ్యాపారులు తప్పనిసరిగా పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలు పాటించాలని ఎస్సై చలికంటి నరేష్ స్పష్టం చేశారు. తాత్కాలిక లైసెన్సులు, సంబంధిత అనుమతులు పొందిన వ్యాపారులు మాత్రమే టపాసుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఎలాంటి అనుమతులు లేకుండా విక్రయాలు చేపడితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాసుల విక్రయ కేంద్రాల వద్ద అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వ్యాపారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్టాళ్ల వద్ద అవసరమైన అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు చేసుకోవడంతో పాటు ప్రమాదాలకు కారణమయ్యే పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పండుగ సమయంలో పెద్ద సంఖ్యలో ప్రజలు టపాసుల కొనుగోళ్లకు వచ్చే అవకాశం ఉన్నందున స్టాళ్ల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉన్నందున వ్యాపారులు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఏదైనా అనుకోని ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఇందుకోసం 112 లేదా 100 నంబర్లకు డయల్ చేయాలని



సూచించారు. పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలు పాటిస్తూ వ్యాపారులు, ప్రజలు దీపావళి పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్సై చలికంటి నరేష్ విజ్ఞప్తి చేశారు.

పల్లె, పట్టణం ఏకమై కూటమికి పట్టం కట్టాయి

: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



ఆంధ్రప్రదేశ్‌లో పట్టణాల నుంచి పల్లెల వరకు ప్రజలు కూటమి పాలనకే సంపూర్ణ మద్దతు ప్రకటించారని, పరిషత్ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయాన్ని అందించి తమపై విశ్వాసాన్ని మరోసారి చాటారని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఓటమిని జీర్ణించుకోలేకే జగన్ విమర్శలు

రాష్ట్రంలో సుమారు 2.6 కోట్ల మంది ప్రజలు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటే, "ఇవి అసలు ఎన్నికలేనా?" అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చులకనగా మాట్లాడటం అత్యంత బాధ్యతారాహిత్యమని గద్దె మండిపడ్డారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.
"2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తే, ఓటమిని జీర్ణించుకోలేక ఈవీఎంలపై నిందలు వేశారు. ఇప్పుడు బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు జరిగితే అంతకంటే ఘనమైన విజయాన్ని ప్రజలు కూటమికి అందించారు. మరి ఇప్పుడు దేనిని తప్పుపడతారో జగన్ సమాధానం చెప్పాలి" అని గద్దె నిలదీశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నేతలు వాస్తవాలను గ్రహించి, ఫలితాలను వక్రీకరించడం మానుకోవాలని హితవు పలికారు.
పులివెందుల తీర్పుతోనైనా కళ్లు తెరవండి
నామినేషన్లు వేయనివ్వలేదంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధమని గద్దె రామ్మోహన్ కొట్టిపారేశారు. సుమారు 9 వేలకు పైగా స్థానాలకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి 19 వేల మంది, వైసీపీ నుంచి 16 వేల మందికి పైగా నామినేషన్లు దాఖలు చేశారని గుర్తుచేశారు. ఇంత స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగినా అసత్యాలు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఇచ్చిన తీర్పునే, గ్రామీణ ప్రజలు పరిషత్ ఎన్నికల్లో పునరావృతం చేశారని తెలిపారు.
"చివరకు జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలోనూ జడ్పీటీసీ స్థానాన్ని కూటమి భారీ మెజారిటీతో గెలుచుకుంది. ఈ ఫలితాలు ఎందుకు వచ్చాయో ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి, ఎన్నికలనే ప్రశ్నించడం వారి అపరిపక్వతకు నిదర్శనం" అని ఆయన విమర్శించారు. గత ఐదేళ్ల వైసీపీ విధ్వంసకర పాలనను, అరాచకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, ఆ చేదు జ్ఞాపకాలే ఈ తీర్పునకు కారణమని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యంపై గౌరవం లేని వ్యక్తి జగన్

జగన్ మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్యంపైనా, ఎన్నికల ప్రక్రియపైనా ఏమాత్రం గౌరవం లేదని గద్దె రామ్మోహన్ తీవ్రంగా విమర్శించారు. "ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత సృష్టించాలనే కుట్రతో రోజూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఆయన తీరు చూస్తుంటే ఓటు వేయడానికి కూడా ఆసక్తి లేనట్లుంది. అలాంటి వ్యక్తి ఏ ముఖం పెట్టుకుని ప్రజలను ఓట్లు అడుగుతారు? రాజకీయాల్లో గెలుపోటములను సహజంగా స్వీకరించకుండా అబద్ధాలతో కాలం గడపలేరు" అని హెచ్చరించారు. తాము ఈ ఎన్నికలను రెండున్నరేళ్ల పాలనపై ప్రజాభిప్రాయ సేకరణగా (రెఫరెండం) భావించామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ నేతృత్వంలో ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ, లోపాలుంటే సరిదిద్దుకుని మరింత నిబద్ధతతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.అన్న క్యాంటీన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటి పథకాలతో ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని, ఈ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని గద్దె వివరించారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుని 2029 ఎన్నికల్లోనూ సంపూర్ణ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక విజయానికి కృషి చేసిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, రాష్ట్ర ప్రజలకు ఆయన మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

చీరాలలో 10 స్థానాల్లో గెలుపు.. కాంగ్రెస్ పార్టీనే ఇక ప్రత్యామ్నాయం: షర్మిల



చీరాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సాధించిన విజయాన్ని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశంసించారు. ఈ ఫలితాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర పీఏసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌కు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 44 స్థానాల్లో భాగంగా కాంగ్రెస్ 42 చోట్ల అభ్యర్థులను నిలబెట్టింది. వారిలో 10 మందిని గెలిపించడంతో పాటు, మిగతా స్థానాల్లోనూ పార్టీని రెండో స్థానంలో నిలబెట్టడంలో ఆమంచి ప్రత్యక్షంగా కృషి చేశారని షర్మిల పేర్కొన్నారు."కాంగ్రెస్ సారథ్యంలో చీరాలలో అభ్యర్థుల గెలుపు మీ కష్టానికి దక్కిన ప్రతిఫలం. స్థానికంగా ప్రజా సమస్యలపై మీ అకుంఠిత పోరాట పటిమకు నిదర్శనం" అని ఆమె అన్నారు. చీరాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం నిజమైన ప్రజాస్వామ్య విజయమని, రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీనే ఇక ప్రత్యామ్నాయమనడానికి ఇదొక సంకేతమని ఆమె వ్యాఖ్యానించారు.ప్రజల గొంతుకను నొక్కిపట్టాలని చూసిన కూటమి శక్తులను ఎదురించి, అధికార బలాన్ని తట్టుకుని, ప్రలోభాలకు లొంగకుండా ప్రజా పక్షాన నిలిచి గెలిచిన వార్డు సభ్యులను షర్మిల అభినందించారు. అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు, కాంగ్రెస్ అభ్యర్థులను నమ్మి ఓటేసిన చీరాల ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకోలేకపోయినా, గౌరవప్రదమైన స్థానాలు దక్కించుకుని ప్రతిపక్ష పాత్ర పోషించబోతున్న కాంగ్రెస్‌దే చీరాలలో అసలైన నైతిక విజయమని ఆమె అన్నారు.చీరాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కూటమి నిర్లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు ఎండగట్టేలా అసలైన ప్రతిపక్ష పాత్ర పోషించాలని ఆమె సూచించారు. గెలుపొందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు అంకితభావంతో పనిచేస్తారని ఆశిస్తున్నట్లు షర్మిల తెలిపారు.

కానిస్టేబుల్ కిరాతకం.. భార్యను చంపి.. గోదావరిలో పడేసి..



భార్యను హత్య చేసిన ఓ ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) కానిస్టేబుల్.. మృతదేహాన్ని మూటలో కట్టి ద్విచక్రవాహనంపై తీసుకెళ్లి గోదావరిలో పడేశాడు. ఈ ఘటనలో అతడికి తండ్రి కూడా సహకరించాడు. పోలీసుల విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. నదిలో గాలింపు చేపట్టిన పోలీసులు మృతదేహాన్ని వెలికితీశారు. నిందితుడి తండ్రిని ఇంకా అరెస్టు చేయాల్సి ఉంది.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ బి. రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం పట్టణంలోని గొల్లగూడెంలో అద్దె ఇంట్లో నివసిస్తున్న బోడా నరేందర్ (ఏఆర్‌పీసీ-623) నవంబర్ 3 రాత్రి భార్య భవానీ (29)ని గొంతు నులిమి హత్య చేశాడు. చేతులతోపాటు స్కార్ఫ్ ఉపయోగించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.
అనంతరం మృతదేహాన్ని గోళియా తండాలోని తన స్వగ్రామానికి తీసుకెళ్లాడు. తండ్రి బోడా హరిలాల్ సాయంతో వ్యవసాయ పొలంలో దాచిపెట్టాడు. నవంబర్ 4 రాత్రి 11 గంటల సమయంలో ఇద్దరూ కలిసి మృతదేహాన్ని ద్విచక్రవాహనంపై భద్రాచలానికి తీసుకెళ్లారు. జాతీయ రహదారి-30 మీదుగా సుమారు 60 కిలోమీటర్లు ప్రయాణించి గోదావరి వంతెన వద్దకు చేరుకున్నారు. అక్కడ మృతదేహాన్ని నదిలో పడేసి ఆధారాలు మాయం చేసేందుకు ప్రయత్నించారు.భవానీ కనిపించడం లేదంటూ ఆమె సోదరి గుండారపు స్వరూప నవంబర్ 6న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదైంది. అదే రోజు నరేందర్ పోలీసులను సంప్రదించి భార్యను హత్య చేసినట్లు అంగీకరించాడు. దీంతో పోలీసులు గోదావరిలో గాలింపు చేపట్టి శుక్రవారం రాత్రి భవానీ మృతదేహాన్ని గుర్తించారు. దాన్ని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి శనివారం పోస్టుమార్టం నిర్వహించారు. నరేందర్‌ను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్పీ తెలిపారు. అతడి తండ్రి హరిలాల్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.భవానీ, నరేందర్‌కు మూడేళ్ల క్రితం ఫేస్‌బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. కొంతకాలం సహజీవనం చేసిన వీరు 2025 ఏప్రిల్‌లో భద్రాద్రి ఆలయంలో వివాహం చేసుకున్నారు. అయితే భవానీని పెళ్లి చేసుకోవడాన్ని నరేందర్ కుటుంబ సభ్యులు వ్యతిరేకించడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవని సమాచారం.